జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి


శంకర్రాయలపేటలో ఆర్వోప్లాంట్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ


పెద్దకాప్పల్లె సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ

- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపీ రెడ్డెప్ప

పెద్దపంజాణి: జగనన్నతోనే సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి పరుగులు తీస్తోందని ఎమ్మెల్యే వెంకటేగౌడ, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప అన్నారు. సోమవారం మండలంలోని శంకర్రాయలపేట, శివాడి, నిడిగుంట గ్రామాలలో రూ. 14.70 లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్లను, చిన్నేపల్లెలో రూ. 60.95 లక్షలతో నిర్మించిన వేసిన సీసీ రోడ్డు, నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు, భద్రాచలంలో రూ: 20 లక్షలతో వేసిన సీసీ రోడ్డు, తర్రపల్లెలో రూ.79.30 లక్షలతో నిర్మించిన సచివాలయం, ఆర్బీకే, జగనన్న పాల వెల్లువ, కొత్తూరు, పెద్దకాప్పల్లెలో రూ.80 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాలను వారు ప్రారంభించి మాట్లాడారు. శుద్ధి చేసిన తాగునీటిని ప్రజలకు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసిందన్నారు. పాడి రైతులకు ఊతం ఇచ్చేందుకు పాల శీతలీకరణ కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 14 ఏళ్ల సీఎంగా పనిచేసిన చంద్రబాబు ప్రజా సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదని, బూటకపు హామీలతో ప్రజలను, డ్వాక్రా మహిళలను వంచించారని, గత ఎన్నికల సమయంలో 600 పైగా హామీలిచ్చి ఒక్కటి కూడా నెరవేర్చని పాపానపోలేదని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ద్వారాలు ప్రజలను నాలుగు విడతల్లో మాఫీ చేశారని, సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థతో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చేశారని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసే పరిస్థితి లేకుండా చేశారన్నారు. ప్రభుత్వ సేవలన్నీ ప్రజల ముంగిటే అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు.

బాబు దండగ అంటే.. జగనన్న పండుగ చేశారు

వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు రైతాంగం సంక్షేమాన్ని విస్మరిస్తే, జగనన్న రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, వాటి ద్వారా రైతులకు అందిస్తున్న సేవలతో వ్యవసాయాన్ని పండుగ చేశారని వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రాబోవు ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సుష్మశ్రీ, సింగిల్‌విండో చైర్మన్ ఓబుల్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, అంజమ్మ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హరినాథ్, పార్టీ జిల్లా కార్యదర్శులు తిమ్మారెడ్డి, సుహేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సింగిల్‌విండో మాజీ చైర్మన్ శంకరప్ప, సర్పంచులు సుబ్రమణ్యంరెడ్డి, అఖిల, పాజిరా, మురళి, రవికుమార్, చంద్రమోహన్, ఎంపీటీసీలు పావని, ఆదెమ్మ, శ్రీనివాసులు, నౌహీరా, పార్టీ నాయకులు లాయర్ భాస్కర్ రెడ్డి, నిడిగుంట ఆంజప్ప, రాజా రెడ్డి, లతీఫ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష


రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి మురళి

పెద్దపంజాణి: ప్రజారోగ్యం కోసమే సీఎం జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మండలంలోని అమ్మరాజుపల్లె సచివాలయంలో సర్పంచ్ స్వర్ణలత అధ్యక్షతన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. వైద్యాధికారులు కోటీరాణి, డాక్టర్ మురళి, డాక్టర్ మానిక 348 మందికి రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఆరోగ్యశ్రీ కింద శస్త్ర చికిత్స కోసం నలుగురిని రెఫర్ చేశారు. 38 మందికి కళ్లద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని విమర్శిస్తే సహించం

పుంగనూరు: కనీస యోగ్యత లేని, వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని రామచంద్రయాదవ్ దురహంకారంతో మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిని విమర్శిస్తే సహించే ప్రసక్తే లేదని పుంగనూరు వైఎస్సార్‌సీపీ నేతలు హెచ్చరించారు. సోమవారం మండల కార్యాలయంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ విలేకర్లతో మాట్లాడారు. 2019 ఎన్నికలలో ఓట్ల కోసం బోకెన్టు ఇచ్చి ప్రజలను మోసం చేసి, ఇప్పుడు పల్లి సీటీ కోసం మంత్రి కుటుంబంపై అవాకులు చెవాకులు పేలితే తగిన బుద్ధి చెబుతామన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని, ఇందుకోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని వెల్లడించారు. పుంగనూరును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. పచ్చగ్యాంగ్‌తో కలసి రామచంద్రయాదవ్ ఆరోపణలు చేస్తే ప్రజలు తరిమికొడతారని స్పష్టం చేశారు. సమావేశంలో బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లె చెంగారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శులు చంద్రారెడ్డి యాదవ్, దేవరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీసీ నాయకుడు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

సమాజానికి వలంటీర్ల సేవలు


వలంటీర్లను సన్మానించిన నాగభూషణం, అలీమ్‌బాషా, నరసింహప్రసాద్

పుంగనూరు: సమాజానికి వలంటీర్ల సేవలు ఎంతో ఉపయోగపడుతున్నాయని రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని 207 మంది వలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులు, నగదు పంపిణీ చేసి సన్మానించారు. నాగభూషణం మాట్లాడుతూ, కుటుంబ సభ్యులకన్నా ఎక్కువగా వలంటీర్లు సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ లలిత, కౌన్సిలర్లు అమ్ము, నటరాజ, కిజర్‌ఖాన్, కాంతమ్మ, రెడ్డెమ్మ, రేష్మా, జేపీ యాదవ్, గంగులమ్మ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

సదుం: స్థానిక సాయిమందిరంలో 20వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు, స్వామి వారికి విశేష అలంకారం చేశారు. భక్తులు భజనలు చేశారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ


విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేస్తున్న ఎంఈఓ

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లె ఆదర్శ పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు సోమవారం విశ్రాంత ఉపాధ్యాయుడు శివయ్య ప్లేట్లు పంపిణీ చేశారు. ఎంఈఓ సాయిలీల మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులకు బోజనం చేసేందుకు ప్లేట్లు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెంగళూరు వెళ్లి పింఛన్ ఇచ్చాడు


సదుం: పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సల్లా


రుయా ఆసుపత్రిలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్ అనిల్


పెన్షన్ అందజేస్తున్న రాజమూర్తి

సదుం: మండలంలోని గొడ్డలవారిపల్లెకు చెందిన కృష్ణమ్మ అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూ..బెంగళూరులో కుమార్తె వద్ద ఉంటోంది. ఆమెకు ఎర్రావారిపల్లె సచివాలయానికి చెందిన వలంటీర్ సల్లా సుమారు 200 కిలోమీటర్ల మేర ప్రయాణించి పింఛన్ అందజేశారు.

తిరుపతికి వెళ్లి..

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లెకు చెందిన నజీర్‌సాబ్ (63) మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ 10 రోజులుగా తిరుపతి రుయా చికిత్స పొందుతున్నాడు. ఇది తెలుసుకున్న బైరెడ్డిపల్లెకు చెందిన వలంటీర్ అనిల్ తన సొంత ఖర్చుతో తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేశారు.

డయాలసిస్ పేషెంట్‌కు పింఛన్ పంపిణీ

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని ఎల్లంకివారిపల్లెకు చెందిన డయాలసిస్ పేషెంట్ ఫయాజ్‌కు వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా సీకేడీయూ పెన్షన్ మంజూరైంది. తొలిసారి ఆయనకు రూ.10వేల పెన్షన్‌ను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో వలంటీర్ షకీరా, జిల్లా వైఎస్సార్ సీపీ జాయింట్ సెక్రటరీ రాజమూర్తి పాల్గొన్నారు.

‘గురుకులం’లో ప్రవేశానికి దరఖాస్తులు

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మహాత్మా జ్యోతీబా పూలే బాలికల పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి.సునీత సోమవారం తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 3,4 తరగతి చదివినవారు అర్హులని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈ నెలాఖరులోపు దరఖాస్తు చేసుకోవాలని లేదా 7842790588, 9121465422 నంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ విస్తృత సమావేశాలు

కుప్పం: నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మంగళవారం వైఎస్సార్‌సీపీ విస్తృత సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. వంద పడకల ఆస్పత్రి ఎదురుగా ఉన్న పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు కుప్పం రూరల్ ప్రాంత నాయకులు, మధ్యాహ్నం 12 గంటలకు రామ్ గంగమ్మ దేవాలయంలో గుడుపల్లె మండలానికి, 2 గంటలకు చంద్రారెడ్డి అతిథి గృహంలో రామకుప్పం మండలానికి, 4 గంటలకు చొండపల్లె వద్ద నిర్మించిన భవనంలో శాంతిపురం మండలం నాయకులకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలియజేసింది. అలాగే సాయంత్రం 6 గంటలకు మున్సిపల్ క్లాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని నాయకులకు సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ నాయకులు హాజరు కావాలని ఎమ్మెల్సీ భరత్ కోరారు.

టిక్కెట్ నిర్ణయం హైకమాండ్‌దే

పలమనేరు: పలమనేరు కాంగ్రెస్ టిక్కెట్ ఎవరికి ఇవ్వాలో పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని, ఎవరికి వారు ఇష్టానుసారంగా తామే అభ్యర్థులమంటూ ప్రచారం చేసుకున్నంత మాత్రాన జరిగేది కాదని పీసీసీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ పార్థసారథి రెడ్డి స్పష్టం చేశారు. పట్టణ సమీపంలోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక అభ్యర్థుల ఎంపికను పార్టీ అధిష్టానం పరిశీలించి అప్పుడు జాబితాను ప్రకటిస్తుందని, దీనిపై ఏమాత్రం అవగాహన లేని వారు తామే పలమనేరు అభ్యర్థి అంటూ ప్రచారాలు చేసుకుంటే అవి కేవలం ప్రచారాలుగానే మిగిలిపోతాయని ఎద్దేవా చేశారు. సమావేశంలో నియోజకవర్గంలోని పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు, పార్టీ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఈరోజు

మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

పులిచెర్ల(కల్లూరు): రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం పులిచెర్ల మండలం పాళెంలో పర్యటించనున్నట్లు ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ తెలిపారు. పాళెంలో రూ.20లక్షల నిధులతో నిర్మించిన పార్కు, షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

వైభవంగా ఆంజనేయస్వామి పుష్పపల్లకి

- స్వామివారిని దర్శించుకున్న జెడ్పీ చైర్మన్ దంపతులు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వెంకటేగౌడ


భక్తజన సందడి నడుమ పుష్పపల్లకిలో ఊరేగుతున్న స్వామివారు

వి.కోట: పట్టణంలోని శ్రీ వీరాంజనేయస్వామి వారి పుష్పపల్లకి సేవ సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు అనంతరం పలు రకాల పుష్పాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. తొలుత ఆలయ ధర్మకర్త నాగరాజేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు జెడ్పీ చైర్మన్ దంపతులకు స్వాగతం పలికారు. సాయంత్రం స్వామివారికి సింగిల్ విండో మాజీ చైర్మన్ దవనం భక్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ స్వామి వారికి పట్టువస్త్రాలను మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, బాణసంచా మోత నడుమ పట్టణ ప్రముఖులతో ఊరేగింపుగా వచ్చి సమర్పించారు. స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం రాత్రి స్వామివారి పుష్ప పల్లకిపై కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగింపు మొదలైంది. ఈ ఊరేగింపు ఉదయం వరకు కొనసాగుతుందని కమిటీ సభ్యులు చెప్పారు. ఇక పల్లకి ముందు కళాకారుల ప్రదర్శనలు, కోలాటాలు, భజనలు, డీజే డ్యాన్సులు, ఆర్కెస్ట్రా హోరు భక్తులను ఉర్రూతలూగించాయి. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి సైతం వేలాది మంది భక్తులు వచ్చారు. ఆలయం వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు అన్నదానం చేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ లింగప్ప పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పీఎస్ లక్ష్మి, ఎంపీపీ యువరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్‌ఖాన్, నాయకులు హరికుమార్, ప్రతాప్ రెడ్డి, సురేంద్రగౌడు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో వీరాంజనేయస్వామి


పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

కుప్పంగారా

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు


కంభంపల్లె సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

బైరెడ్డిపల్లె: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలోని కంభంపల్లె సచివాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలోని రికార్డులు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అటెండెన్స్‌ను పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చూడాలన్నారు. జగనన్న కాలనీలో నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం బయోమెట్రిక్ నమోదు చేసి సమయానికి ఇవ్వకుండా ఉద్యోగులు సొంత పనుల నిమిత్తం వెళ్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

7న మార్కెట్ల వేలం

రొంపిచెర్ల: ఈ నెల 7న రొంపిచెర్ల మార్కెట్ల వేలం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఇబ్రహీంఖాన్, కార్యదర్శి నాగరాజ సోమవారం తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు వారపు సంత కు రూ.2 లక్షలు, దినసరి మార్కెట్ రూ.80 వేలు, ప్రైవేటు బస్టాండ్‌కు రూ.80 వేలు గ్రామ పంచాయతీ డిపాజిట్ చేయాలని, వేలంలో దక్కించుకున్న వారు వారం రోజుల పూర్తి నగదు చెల్లించాలన్నారు. అలాగే విద్యుత్ విడి పరికరాలు, నీటి సరఫరా పైపులు, విద్యుత్ మోటార్ల రిపేర్లు, స్టేషనరీ సరఫరా, సిబ్బంది యూనిఫాం, ఆయిల్, సోపులు సరఫరా చేయడానికి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. వీటికి కూడా రూ.5 వేల చొప్పున డిపాజిట్ చేసి టెండర్లలో పాల్గొనవచ్చన్నారు.

తహసీల్దార్‌గా శివయ్య



పుంగనూరు: తహసీల్దార్‌గా శివయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వెదురుకుప్పం మండలం నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సేవల్లో ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

తహసీల్దార్‌గా శివరాముడు



చౌడేపల్లె: తహసీల్దార్‌గా ఎం.శివరాముడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీలో భాగంగా కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం నుంచి ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం ఉద్యోగులతో సమావేశమై వివిధ అంశాలపై ఆయన మాట్లాడారు.

చట్టాలపై అవగాహన


మాట్లాడుతున్న ఏపీపీ రంజిత్‌షా

పలమనేరు: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్‌షా అన్నారు. మండలంలోని జగమర్లలో సోమవారం ఆయన గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తారని, అలాగే తల్లిదండ్రుల బాగోగులను విస్మరిస్తే కుమారులపై కేసులు నమోదు చేయవచ్చన్నారు. మహిళలకు దిశ లాంటి చట్టాలున్నాయన్నారు. బాధితులకు మండల న్యాయసేవా ద్వారా ఉచిత న్యాయసేవలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

హైస్కూలుకు పూర్వ విద్యార్థి వితరణ


మాట్లాడుతున్న విజయకుమార్

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని వీకే పల్లెకు చెందిన విజయకుమార్ తన ఉన్నతికి బాటలు వేసిన పులిచెర్ల హైస్కూలుకు రెండవ చొప్పున కంప్యూటర్లు, ప్రింటర్లు, ఒక వాటర్‌ఫిల్టర్, మూడు రూటర్లు, మూడు ఐరన్ ర్యాక్‌లు, 15 డెస్కులను వితరణ చేశారు. వీటి విలువ రూ.2.80లక్షలు. అలాగే ప్రార్థనా సమావేశ హాలుకు రూ.2 లక్షలు, స్థానిక విశ్రాంత ఉపాధ్యాయులు రూ.50 వేలు అందజేశారు. ప్రస్తుతం విజయకుమార్ హబ్బీలో కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. పాఠశాలలోని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, కెనరా బ్యాంకు డివిజనల్ మేనేజర్ శరవణ, కల్లూరు కెనరా బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, పాఠశాల హెచ్ఎం సయ్యద్ సాహెబ్ వల్లి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.